శ్రీ మతే రామానుజాయ నమః శ్రీ ఎంబార్ స్వామినే నమః

శ్రీ యతిరాజ నారాయణ రామానుజ జీయర్ తిరువడిగళే శరణం:

# MADHURAMANGALAM EMPERUMANAR JEEYAR MUTT TRUST (Regd)


Sannidhi Street, Madhuramangalam, Kanchipuram - 602 108

Tamil Nadu, INDIA. Ph: +91 44 27192113 / 4.

E-mail: ramanujapatasala@gmail.com & yahoo.com

Website: http://www.madhuramangalamjeeyar.org &. com


---

శ్రీ రామానుజాచార్యుల వారి జన్మస్థలమైన శ్రీ పెరుంబదూరు సమీపము గల మధుర మంగళంనందు శ్రీ యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మఠము కలదు.

శ్రీ రామానుజాచార్యుల పిన్ని కొడుకైన శ్రీ ఎంబార్ స్వామి జన్మస్థలమైన మధురమంగళములో శ్రీ కమలవల్లి అమ్మవారు సమేత శ్రీ వైకుంఠనాధ స్వామి సన్నిధి, శ్రీ ఆండాల్ అమ్మవారి మరియు శ్రీ ఎంబార్ స్వామి వారి సన్నిధి గల దేవాలయము వెయ్యి సంవత్సరాల పైబడిన చరిత్ర కలిగినది. నిత్యము తామర పుష్పములతో అర్చన ఇత్యాది అలంకారములు జరుగుచున్నది. ఇక్కడ స్వామిని దర్శనము చేసుకున్న వారికి కంటి చూపు సంబంధిత వ్యాధులు నయమగును. ఈ గ్రామము మరియు పరిసరాలయందు వివిధ రంగుల తామర పుష్పాల మంచినీటి కొలనులు కలవు. ఈ ప్రదేశము దక్షిణ మధురగా ప్రసిధిగాంచినది.

శ్రీ యతిరాజు నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు ( అల్లంపల్లి మాధవ స్వామి వారు ) పరమ పవిత్రమైన 108 వైష్ణవ దివ్య దేశాల విజయ యాత్ర పేరున ఆగష్టు నెల నుండి దశల వారిగా పూర్తి చేయుటకు సంకల్పించినారు.

మొదట విడతలో వడ నాడు యందు నేపాల్, ఉత్తర భరతదేశమునగల దివ్య దేశాలు అనగా 1. నేపాల్‌లోని శ్రీ ముక్తినాథ స్వామి 2. అయోధ్య 3. నైమిశారణ్యం 4. బద్రీనాథ్ 5. జోషిమఠం 6. దేవ ప్రయాగ 7. బృందావనము 8. మధుర ( నందగోకులము ) 50 మంది మఠం శిష్యులు మరియు భక్తులతో వర్షాకాలంలో అడవులు, కొండలు, హిమాలయా పర్వతాలు, ఏరులు సెళయేళ్ళు , పుణ్య గంగా, యమున, సరస్వతి, గంధకి, ఖాలి నదీ జలాల మీదుగా 8000 కి.మీ రోడ్డు ప్రయాణము చేసి సందర్శించి స్వామి వారి తీర్థ ప్రసాదములు మరియు కృపాకటాక్షములు పొంది మఠం చేరుకొని యాత్ర పూర్తి చేసారు.

రెండవ విడతలో శ్రీ స్వామి వారి మఠము నుంచి 29 నవంబరు 2010 నుండి 12 డిసెంబర్ 2010 వరకు 108 భక్తులతో తమిలనాడు లోగల చోల మండలములోని 40, తొండనాడు లోని 13, నడనాడులోని 2, వడనాడులోని 1, దివ్య దేశాలు మరిము 7 అల్వార్లు ఆచార్యుల జన్మ స్థలాలు సందర్శించి శ్రీ మఠం చేరుకొని యాత్ర ముగించారు.

మూడవ విడతలో భగంగా ఫబ్రవరి 3 నుండి 13 , 2011 వరకు తమిళనాడులోని పాండ్యనాడులో ఉన్న 18 దివ్యదేశాలు మరియు కేరళలోని మలైనాడు లోని ఉన్న 13 దివ్య దేశాలు, గురువాయుర్, తిరుపూర్ తిరుపతి, నవ తిరుపతి, కన్యాకుమారిలోన ఉన్న విశిష్ఠ దేవాలయాలను సందర్శించుటకు శ్రీ స్వామి వారు సంకల్పించారు.

శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో శ్రీ భగవన్ నారాయణనుని సేవలో శ్రీ భగవత్ రామానుజాచార్యుల వారి ఆచార్య గురు పరంపరలో శ్రీ యతిరాజ నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో, సాంప్రదాయ వస్త్రధారణలో, భజనలు, కీర్తనలు, అళ్వార్లు మధురంగా ఆలపించిన పాశురాలు ( దివ్య ప్రబంధము) పారాయణము చేసే శిష్యులతో, గోష్టిలో భాగంగా స్వామిని దర్శించుకొనే అవకాశము తద్వార పొందే దవ్యానుభూతి మరువలేనిది, వెల కట్టలేనిది . కావున భక్తులందరు ఈ మహత్తర సదావకాశాన్ని వినుయోగించుకొనవలసిందిగా, మనవి చేయుటమైనది ఈ యాత్రలో పాల్గొనదలచిన వారు వీలయినంత త్వరగా మఠం శ్రీ కార్యము సభ్యుల వద్ద కేవలము రూ.5000/- ఒక్కరికి, చొప్పున చెల్లించి తమ పేరు ఇతర వివరములు నమోదు చేసుకోవలెను. భక్తులు తమతో పాటు ప్లేటు, గ్లాసు, వాటర్ బాటిల్ దుప్పట్లు, మందులు, ఇతర అత్యవసర వస్తువులు సమకూర్చకోవలెను, విలైనంత తక్కువ సామానుతో రావసినదిగా మనవి.

ఈ యాత్రలో పాల్గొను భక్తులందరికి తధియారాదన (తీర్థ ప్రసాదములు) మఠము ద్వారా ఉచితంగా అందించబడును.

సత్ సంకల్పం : 31 దివ్యక్షేత్రాలు, 4 విశిష్ట దేవాలయాలలో గల భగవంతుడిని శ్రీ స్వామి వారు మన అందరితో కలిసి ఆరాదించడం.

ప్రయాణ రుసుము: వివిధ ప్రదేశ, దేశ, విదేశాల నుండి వచ్చు భక్తులు వారి వివరములను శ్రీ కార్యం సభ్యులకు భక్తునికి 5,000/-రూ॥ రుసుము జనవరి 5 వ తారిఖు లోపల సమర్పించవలెను. రుసుము నెరుగా మఠము పంపదలచిన భక్తులు ఈ అకౌంట్ నెంబర్ : **12911559975** , **Name: Yathiraja Narayana Ramanuja Jeeyar**, **Branch**: **Sri perumbudur, Bank: Karur Vysya Bank** ఓరు లో జమచెయవలెను.

వివరాలకు మఠము లేదా ఈ క్రింది శ్రీ కార్యము సభ్యులను సంప్రదించగలరు.


SHREEMAN RAMACHARYULU - 0 97903 04799
SHREEMAN RAVINDRA RAAMANUJA DASAN - 9676671579 (A.P), 09600422903 (T.N)
SHREEMAN NARAYANA - 9959521952
SHREEMAN MARIMGANTI ANANDA CHARYULU - 99480 79456
Sri Karyam Sriman Ravidra Ramanuja Dasan (RRD)
E-mail: ravindrasriramanjadasan@gmail.com & yahoo.com